## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 29 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో బి. నాగరాజు (మిలిటరీ) అన్నదానం నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న వారికి నిత్యం జరుగుతున్న సేవా కార్యక్రమాలను చూసి, తాను కూడా ఒకరోజు అన్నదానం చేయాలన్న సంకల్పంతో ఆయన ఆశ్రమానికి వచ్చి భోజన ఏర్పాట్లు చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన మిత్రులు ఎం.సి. పెద్దన్న, కొండారెడ్డి (చిన్నపిల్లల వైద్యుడు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమంలో నివసిస్తున్నవారు అందరూ బి. నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు

## రైతుల చేతుల మీదుగా రైతు సంఘం డైరీ, పత్రికలు విడుదల



యాడికి, జనవరి 29 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతి సంవత్సరం విడుదల చేసే రైతు డైరీ, రైతు పత్రికలను గురువారం యాడికి మండలం వేములపాడు గ్రామంలోని వీకే వారి వ్యవసాయ క్షేత్రంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు, రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వీకే ప్రదీప్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీరాములు, కార్యదర్శి ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దళారుల దోపిడీని అరికట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని, రాయల చెరువును పూర్తిస్థాయిలో నింపి చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేయాలని కోరారు. యాడికి కాలువ శుభ్రపరిచే పనులకు చొరవ తీసుకున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, సీపీఐ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు

## యాడికిలో శివ స్వాముల గ్రామోత్సవం



యాడికి, జనవరి 29 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శివ స్వాములు గురువారం గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భోగ లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వేళ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై భోగ లింగేశ్వర స్వామివారిని ప్రతిష్ఠించి గ్రామంలోని ప్రధాన పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపులో శివయ్య భక్తి పాటలు, డప్పు వాయిద్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
గ్రామోత్సవ కార్యక్రమంలో శివ స్వాములు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని భక్తి భావంతో నిర్వహించారు

## ఆదోని లో చోరీ బాధితురాలు ట్రాన్స్ జెండర్ జాను



ఆదోని, జనవరి 29 (అనంత ప్రభ)
ఆదోని మండల వైయస్సార్ కాలనీలో ట్రాన్స్ జెండర్ జాను ఇంట్లో చోరీ 6,5 తులాల బంగారం 20, తులాల వెండి రూ 2, లక్షలు రూపాయలు నగదు ఎత్తుకెళ్లారు బాధితురాలు పెళ్లి ఫంక్షన్ ముగించుకొని తన నివసిస్తున్న వైఎస్సార్ కాలనీలో ఆమె నివాసానికి వచ్చి నగలు బీరువాలో పెట్టి భోజనం కోసం బయటకు వెళ్లిన సమయంలో ఈ దోపిడీకి పాల్పడింది తిరిగి ఆమె నివాసానికి వచ్చేసరికి ఇల్లు తాళం పగలగొట్టి లాక్ వేసినట్టుంది గుర్తించింది బాధితురాలు ఆదోని మండల కపటి గ్రామనికి చెందిన ట్రాన్స్ జెండర్ జాను పోలీసులకు ఫిర్యాదు మేరకు గాలింపు..

## స్వర్గస్తులైన మెళవాయి సర్పంచ్ రంగనాథ్ వారి తండ్రి పూలరంగప్ప



గుడిబండ, జనవరి 29 (అనంత ప్రభ)
మెళవాయి సర్పంచ్ రంగనాథ్ వారి తండ్రి పూలరంగప్ప 75 వయస్సు స్వర్గస్తులైనారు,ఈ విషయం తెలుసుకున్న రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు, గుడిబండ జడ్పీటీసీ భూతరాజు, వైయస్సార్సీపీ నాయకులు జిల్లడకుంట మంజునాథ్, జయరాజు, రాజశేఖర్, గుండుమల నాగేష్ వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మ శాంతి కలగాలనిదేవుణ్ణి కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢసానిభూతి తెలియచేసి వైయస్సార్సీపీ పార్టీ ఎల్లవేళలా అండగాఉంటుందని తెలియచేయడమైనది

## వాహనాలను జాగ్రత్తగా నడపండి, సిఐ రాజు



కూడేరు, జనవరి 29 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వాహనదారులకు గురువారం రోజున మండల కేంద్రంలోని జాతీయ రహదారి వైఎస్ఆర్ సర్కిల్ వద్ద జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులతో కలిసి మానవంగా హారంగా ఏర్పడి వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పక హెల్మెట్ ధరించాలని అలాగే మద్యాన్ని సేవించి సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా మిమ్మల్ని నమ్ముకొని మీ మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులు నిరాశ్రయులు అవుతారని, అలాగే మద్యాన్ని సేవించి సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలను నడపడం ద్వారా తోటి ప్రాయాణికులకు ప్రమాదం కారాదని, 18 సంవత్సరాలలోపు ఉన్న చిన్న పిల్లలు ద్విచక్ర వాహనాలను నడపరాదని, ప్రతి ఒక్కరూ వాహనాలను జాగ్రత్తగా నెమ్మదిగా నడపాలని అతివేగం ప్రమాదాలకు కారణం అవుతుందని.. వాహన, రోడ్డు నిబంధనకు వ్యతిరేకంగా నడిపితే చట్టపరమైన చర్యల తప్పవని సీఐ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు, ఏఎస్ఐ రామానాయుడు, వారి సిబ్బంది, ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో సిఐటీయు మండల నూతన కమిటీ ఎన్నిక



యాడికి, జనవరి 29 (అనంత ప్రభ)
ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సిఐటియు యాడికి మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమా గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించి కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సిఐటియు యాడికి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఅధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, కార్యదర్శిగా మహాలక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా మాయకుంట్ల మోహన్, ట్రెజరర్‌గా రాజ్యలక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బషీరాబాద్, పెద్దన్న, శ్రీనివాసులు పాల్గొనగా, నూతనంగా బండారు రాఘవ, శివన్న, నబి రసూల్ సిఐటియులో చేరారు

## పేదరికాన్ని జయించి పీహెచ్డీ అందుకున్న యాడికి నాగేంద్ర



యాడికి, జనవరి 29 (అనంత ప్రభ)
పేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదువుకుంటూ పీహెచ్‌డీ సాధించిన యాడికిలోని అంబేద్కర్ కాలనీ యువకుడు నాగేంద్ర పలువురికి ఆదర్శంగా నిలిచాడు. చెన్నైలోని ప్రముఖ వెల్స్ విశ్వవిద్యాలయం నుంచి ఆయన డాక్టరేట్ పట్టా పొందారు. క్రమశిక్షణ, సంకల్పం,సాదాసీదా జీవన విధానంతో ముందుకు సాగిన నాగేంద్ర, సమస్యలకు తలొగ్గకుండా పట్టుదలనే ఆయుధంగా చేసుకుని లక్ష్య సాధనలో విజయం సాధించారు. పేద కుటుంబ నేపథ్యాన్ని అధిగమించి డాక్టరేట్ స్థాయికి ఎదగడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. నాగేంద్ర తన పాఠశాల విద్యను యాడికి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పూర్తి చేశారు. డిప్లొమాను ప్రొద్దటూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో, బీటెక్‌ను ప్రొద్దుటూరులోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో, ఎంటెక్‌ను జెఎన్‌టీయూ అనంతపురంలో పూర్తి చేశారు. గ్రిడ్ ఇంటర్‌ఫేస్డ్ హైబ్రిడ్ వాటర్ పంపింగ్ సిస్టమ్ విత్ ఇంటెలిజెంట్ కంట్రోలర్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను వెల్స్ విశ్వవిద్యాలయం నాగేంద్రకు పీహెచ్‌డీ ప్రదానం చేసింది. గురువారం చెన్నైలోని వెల్స్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన డాక్టరేట్ పట్టా అందుకున్నారు. యాడికికి చెందిన యువకుడు డాక్టరేట్ సాధించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

## జస్టిస్ పున్నయ్య కమిషన్ సూచనలు అమలు చేయాలి



యాడి,కి జనవరి 29 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో జస్టిస్ పున్నయ్య గారి కమిషన్ సూచనల మేరకు ప్రతినెల 25 నుంచి 30వ తేదీ లోపు పౌర హక్కుల దినోత్సవాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని యాడికి ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ కోరారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దారు, పోలీసు ఉన్నతాధికారులు, విద్యా శాఖ అధికారులు, వైద్య శాఖ అధికారులు సహా అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరై ఎస్సీ, ఎస్టీ కాలనీల ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ ద్వారా ప్రజల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమకు కల్పించబడిన హక్కులు, ఉన్నత విద్య, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అవగాహన సదస్సుల్లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని గ్రామాల్లో సామాజిక చైతన్యం పెంచాలని, పల్లెల్లో న్యాయం, భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ అంశాన్ని యాడికి మండల తహశీల్దారు పరిగణలోకి తీసుకొని, సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు నల్లప్ప, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, సాగర్,మనోజ్,డేవిడ్, చంద్రశేఖర్, చిన్న యేసు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే డిజిటల్ చలానాలు తప్పవు



ఆదోని, జనవరి 29 (అనంత ప్రభ)
ఆదోని పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలనే లక్ష్యంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. ఈ క్రమంలో ఎమ్మిగనూరు సర్కిల్‌లోని ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, పట్టణంలో శాంతియుతమైన మరియు క్రమబద్ధమైన రవాణా వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రజలకు మరింత భద్రతను కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు.
అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, రేపటినుంచి ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్నాయి. సిగ్నల్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై డిజిటల్ కెమెరాల సహాయంతో ఆటోమేటిక్‌గా చలానాలు జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. కావున వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ చర్యను స్థానికులు హర్షంతో స్వాగతిస్తూ, ఆదోనిలో ట్రాఫిక్ క్రమశిక్షణకు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్ర ఆర్థిక మంత్రిని మర్యాదపూర్వకంగా కలిగిన ఉరవకొండ జనసేన పార్టీ ఇంచార్జ్



ఉరవకొండ, జనవరి 29 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ గురువారం రోజున విజయవాడ వెలగపూడి సచివాలయంలోనే మంత్రి ఛాంబర్ నందు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు "పయ్యావుల కేశవ్" ను మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ ఌ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించుతున్న ఏపీవో



శింగనమల, జనవరి 29 (అనంత ప్రభ)
బుక్కరాయసము మండలంలోని పి ఏ.కాలనీలోని నారాయణప్ప కుంట లో పూడికతీత, ఉపాధి హామీ పనులను పరిశీలించుతున్న ఏపీవో సుజాత మేడం , సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు, తరిమెల రామాంజనేయులు, ఉపాధి హామీ పనులను పరిశీలిస్తూ కూలీల సమస్యలు అడిగి కూలీల సమస్యలు పరిష్కరించి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త వి జి రామ్ + పేరు తొలగించి కూలీలకు సక్రమంగా వారికి పనులు కల్పించాలని. ఏపీఓ రామాంజనేయులు కూలీల తరఫున కోరడం జరిగినది.

## క్రైస్తవులు రాజకీయ నాయకత్వం దిశగా ఎదగాలి




రాయదుర్గం, జనవరి 29 (అనంత ప్రభ)
రాయదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు గురువారం క్రైస్తవ పాస్టర్లు నిర్వహించిన సువార్త మహాసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ పాల్గొని మాట్లాడుతూ ప్రార్థన మరియు ఆధ్యాత్మిక వైపే ఎప్పుడూ ఉంటూ రాజకీయ నాయకత్వం వైపు కూడా రావాలని, ఎదగాలని పిలుపునిచ్చారు. ఎప్పుడైతే ఒక కులం వారు చట్టసభల్లో వెళ్ళరు ఆ కులం వెనకబాటుకు మూలమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అన్నారని మరియు క్రైస్తవ సోదరులు ఐక్యమత్యంగా ఉన్నప్పుడే తమ మతం బలపడుతుందని చట్టసభల్లో కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయని బి ఏం నాదల్ అన్నారు. భారతదేశం నందు పౌరుడు ఏ మతాన్ని అయినా స్వీకరించే స్వేచ్ఛను ప్రజాస్వామ్యం భారత్ లో లౌకికత్వం కలిపించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు

## తక్ష శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



రాయదుర్గం, జనవరి 29 (అనంత ప్రభ)
రాయదుర్గం శాసనసభ్యులు శ్రీ కాలవ శ్రీనివాసులు గారి ముద్దుల మనవడు, యువనాయకుడు శ్రీ కాలవ భారత్ గారు--సతీమణి డా. నిర్మల గారి ముద్దుల కుమారుడు తక్ష శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మానవీయతకు ప్రతీకగా నిలిచే సేవా కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా వెంకీ సహకారంతో సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోనే నిరుపేదలు, అవసరార్థులకు ఆహారం పొట్లాలు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారుల జన్మదినాన్ని సేవా భావంతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు.
సేవా భారత్ ట్రస్ట్ ప్రతినిధులు జి.గంగారామ్ మాట్లాడుతూ, సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో
తేజ,గావిశిద్దా,సోంనాథ్,వెంకటేశులు,సూర్య, తదితరులు పాల్గొన్నారు



AP 4PG 30 - 1- 2026 FRIDAYqxp_Layout 1 30-01-2026 07:24 AM Page 3



## గ్రూప్--2 ఫలితాల్లో సౌలహళ్లికి గర్వకారణం డిప్యూటీ తహసిల్దార్‌గా ఎంపికైన రాజేష్



మంత్రాలయం, జనవరి 29 (అనంత ప్రభ)
ఈరోజు విడుదలైన గ్రూప్--2 ఫలితాల్లో మంత్రాలయం మండలం సౌలహళ్లి గ్రామానికి చెందిన రాజేష్ డిప్యూటీ తహసిల్దార్‌గా ఉద్యోగం సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన రాజేష్ విజయం సౌలహళ్లి గ్రామ ప్రజలకు ఆనందాన్ని కలిగించింది.
సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఈ ప్రతిష్ఠాత్మకమైన పదవిని సాధించడం ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. రాజేష్ సాధించిన ఈ విజయం వల్ల సౌలహళ్లి గ్రామం పేరు జిల్లా స్థాయిలో మార్మోగింది.
ఈ సందర్భంగా సౌలహళ్లి ప్రజల తరఫున ఈడిగ రాజేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామ ముద్దుబిడ్డగా ఎదిగి, ప్రభుత్వ సేవలోకి అడుగుపెట్టిన రాజేష్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.
రాజేష్ విజయంపై గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. యువత ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని గ్రామ నాయకులు పిలుపునిచ్చారు.

## యాడికి మండలంలో గంజాయి మత్తులో యువకుల హల్‌చల్



యాడికి, జనవరి 29 (అనంత ప్రభ)
యాడికి మండలంలో గంజాయి, మద్యం మత్తులో యువకులు అల్లరి సృష్టించిన ఘటన కలకలం రేపింది. గుత్తికి చెందిన అజయ్ రాజు, ఆదిత్య వర్మ అనే ఇద్దరు యువకులు కోన సమీపంలో స్నేహితులతో కలిసి గంజాయి, మద్యం సేవించి రచ్చ చేస్తున్నారనే సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.
యాడికి సీఐ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కోనప్పలపాడు పికెట్‌లో ఉన్న కానిస్టేబుల్‌ను సంఘటన స్థలానికి పంపించారు. అయితే అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్‌ను లెక్కచేయకుండా యువకులు తమ వాహనంలోకి ఎక్కి నిర్లక్ష్యంగా వెళ్లిపోవడంతో, వెంటనే ఈ విషయం సీఐకి తెలియజేశారు. దీంతో యాడికి, కోన రోడ్డుకు సమీపంలో ఉన్న ఇతర పోలీస్ సిబ్బంది వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రయాణిస్తున్న కారుపై గుంతకల్ ఎమ్మెల్యేకు సంబంధించిన ఎమ్మెల్యే హోదా స్టిక్కర్ ఉండటంతో చర్చ మొదలైంది. దీనిపై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వీడియో ద్వారా స్పందిస్తూ, గంజాయి బ్యాచ్‌కు ఎక్స్పైర్ అయిన ఎమ్మెల్యే హోదా స్టిక్కర్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇలాంటి అల్లరి మూకలపై కౌన్సిలింగ్ నిర్వహించి నిజాలు వెలికితీయాలని సూచించారు. ఈ ఇద్దరు నిందితులను ఎస్పీ కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటన గురువారం పలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్‌గా మారింది.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వై జయ మనోజ్ రెడ్డి




ఆదోని, జనవరి 29 (అనంత ప్రభ)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరమైన అంశాలు అలాగే నియోజవర్గం లో సమస్యలు జగన్మోహన్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, మన ప్రభుత్వం వచ్చాక ఆదోని నియోజవర్గ అభివృద్ధికి మరింత సహకరిస్తానని తెలియజేయడం చాలా సంతోషం, రాబోయే రోజుల్లో ఆదోని నియోజకవర్గం నుండి నాయకుల, కార్యకర్తలకు అండగా ఇప్పుడు ఎప్పుడు ఎప్పుడు..

## మహాత్మా గాంధీ సందేశ యాత్రలో సంఘీభావం తెలిపిన గౌని ప్రతాప్ రెడ్డి



రాయదుర్గం, జనవరి 29 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలంలో అగ్రంపల్లిలో చేరిన మహాత్మా గాంధీ సందేశ యాత్రలో శ్రీ రఘువీరా రెడ్డి గారితో పాటు పాదయాత్రలో భాగస్వాములు అయ్యి సంఘీభావం తెలిపిన అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య , రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి, దారి పొడవునా బారులు తీరి స్వాగతిస్తున్న ప్రజలు, పల్లె పల్లెలో మహాత్మా గాంధీ సందేశాన్ని వినిపిస్తూ ముందుకు సాగుతున్న నేతలు. మూడు రోజుల పాదయాత్రలో మహాత్మా గాంధీ గారి జీవితమే ప్రతి మానవాళికి ఒక సందేశం అన్న స్ఫూర్తితో నినాదంతో ముందుకెళ్తున్నామని గౌని ప్రతాప్ రెడ్డి వివరించారు.
రాను రాను మహాత్మా గాంధీ గారి పైన లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ, వారి పేరుతో ఉన్న పథకాలను సైతం మారుస్తూ, పేదల సంజీవిని లాంటి మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ, పేరు మార్చడమే కాకుండా వంద రోజులు కచ్చితంగా పని ఇవ్వాలన్న చట్టాన్ని కూడా తీసివేసి పేద ప్రజల పొట్ట కొడుతున్న ఎన్డీఏ ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు పాదయాత్రలో వెళ్తున్న నేతలకు సంఘీభావం తెలుపుతున్నారు

## కర్నూలులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు



కర్నూల్, జనవరి 29 (అనంత ప్రభ)
టీడీపీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమం
2019 నుంచి 2024 వరకు కొనసాగిన గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించబడినట్లు సిట్ అధికారులు నిర్ధారించడంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామాలతో భక్తుల్లో ఏర్పడిన ఆందోళనను దృష్టిలో పెట్టుకుని, ఆలయాల పవిత్రతను కాపాడాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ ఆదేశాల మేరకు కర్నూలు నగరంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొరకంచి రవికుమార్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజారుల సమక్షంలో సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభ్రాతృత్వం, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, రాష్ట్ర డైరెక్టర్లు సంజీవ లక్ష్మి (బోయ కార్పొరేషన్), ఆనందరావు (బ్రాహ్మణ కార్పొరేషన్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
అలాగే జిల్లా పార్టీ కమిటీ సభ్యులు సోమిశెట్టి శ్రీకాంత్ (ఉపాధ్యక్షులు), రాజశేఖర్ రెడ్డి (కార్యాలయ కార్యదర్శి), కార్పొరేటర్లు సుంకన్న, కె. పరమేష్, పెనికలపాటి నాగేశ్వరరావు, రవి తదితరులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేవాలయాల పవిత్రతకు భంగం కలిగించే ఘటనలు అత్యంత బాధాకరమని అన్నారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే ఆలయాల పరిరక్షణ, ఆధ్యాత్మిక విలువల కాపాడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని వారు పేర్కొన్నారు

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఓబీసీ రిజర్వేషన్ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతా ఎమ్మెల్యే డా. పార్థసారధి వాల్మీకి హామీ



ఆదోని , జనవరి 29 (అనంత ప్రభ)
గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజానికి ఓబీసీ రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగిన న్యాయం చేయలేదని వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఓబీసీ సాధన సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థ-సారథి వాల్మీకి ని మర్యాదపూర్వకంగా కలిసి, 2026 ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించే అంశాన్ని అసెంబ్లీలో చర్చించి, రాష్ట్ర మంత్రివర్గం ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వినతిపత్రం అందజేశారు. వినతికి స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి సానుకూలంగా స్పందిస్తూ,
“ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 20 వేల మంది వీరశైవ లింగాయత్ లింగ బలిజలు నివసిస్తున్నారు. వారి సమస్యలను అసెంబ్లీలో తప్పకుండా లేవనెత్తుతాను. ఈ అంశంపై ముఖ్యమంత్రి తో, మంత్రివర్గంతో చర్చించి మీకు న్యాయం జరిగేలా నా వంతు పూర్తి ప్రయత్నం చేస్తాను. అవసరమైతే మిమ్మల్ని ముఖ్యమంత్రి ని కూడా కలిపిస్తాను” అని హామీ ఇచ్చారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు విద్య, ఉపాధి అవకాశాల్లో గత పదేళ్లుగా జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యే తో విస్తృతంగా చర్చ జరిగినట్లు నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఓబీసీ సాధన సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కుల సంఘ పెద్దలు చిన్న బసప్ప దేశాయి, చంద్రన్న, జగదీష్,
వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామకూర వీరప్ప,
రాష్ట్ర నాయకులు వజ్రగిరి రాయచోటప్ప, మల్లికార్జునప్ప, టీచర్ ఈరన్న, పరమేశ్వరప్ప, బసవరాజ్, ధనాపురం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.
సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే డిజిటల్ చలానాలు తప్పవు



ఆదోని, జనవరి 29 (అనంత ప్రభ)
ఆదోని పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలనే లక్ష్యంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. ఈ క్రమంలో ఎమ్మిగనూరు సర్కిల్‌లోని ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, పట్టణంలో శాంతియుతమైన మరియు క్రమబద్ధమైన రవాణా వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రజలకు మరింత భద్రతను కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు.
అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, రేపటినుంచి ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్నాయి. సిగ్నల్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై డిజిటల్ కెమెరాల సహాయంతో ఆటోమేటిక్‌గా చలానాలు జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. కావున వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ చర్యను స్థానికులు హర్షంతో స్వాగతిస్తూ, ఆదోనిలో ట్రాఫిక్ క్రమశిక్షణకు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా శాఖ కమిటీ ఎన్నిక



పుట్టపర్తి, జనవరి 29 (అనంత ప్రభ)
ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా బ్రాంచ్ పదవీకాలం ముగిసినందున ఈరోజు హిందూపురం తహసిల్దార్ వారి కార్యాలయంలో శ్రీ మహబూబ్ పీరా రిటైర్డ్ తహసిల్దార్ ఎన్నికల అధికారి గారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సదరు ఎన్నికలలో రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసిల్దార్ శ్రీ మైనుద్దీన్ గారిని జిల్లా చైర్మన్ గా, ఆర్టీసీ శాఖ కదిరి డిపోకు చెందిన శ్రీ జివై పద్మనాభరావు గారిని జనరల్ సెక్రటరీగా, కార్మిక శాఖ కు చెందిన ఎన్ వి రమణారెడ్డి గారిని అసోసియేట్ చైర్మన్ గా, పెన్షనర్ అసోసియేషన్ కు చెందిన బి లోకేష్ గారిని కోశాధికారిగా, బి సత్యనారాయణ గారిని, డి చౌడప్ప గారిని, కే శ్రీనివాసులు, రుక్మిణి గార్లను వైస్ చైర్మన్ లుగా, పి భార్గవ్ చౌదరి, సి షరీఫ్, టి మల్లికార్జున, సి రవీంద్రారెడ్డి గార్లను సెక్రటరీలుగా శ్రీ సత్య సాయి జిల్లా శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
జిల్లా కమిటీ చైర్మన్ శ్రీ మైనుద్దీన్ సార్ గారు మాట్లాడుతూ ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా ఫిబ్రవరి 5వ తేదీ విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరుగబోయే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహా సభను జయప్రదం చేయండి . ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా గౌ॥ఆర్థిక శాఖామాత్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు, గౌ॥పౌర సరఫరా శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, గౌ॥వైద్య ఆరోగ్య శాఖామాత్యులు శ్రీసత్య కుమార్ యాదవ్ గార్లు పాల్గొంటున్నారు .
ఉద్యోగులకు రావల్సిన బకాయిలు, 12వ పీఆర్సీ, మధ్యంతర భృతి తదితర ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారమే ఏపీ జెఏసి అమరావతి ముఖ్య ధ్యేయం అని పిలుపునిచ్చారు.
జిల్లా కమిటీ ఎన్నికలో భాగంగా ఏపీజేఏసీ అమరావతి లోని అన్ని అనుబంధ సంఘాల ఉద్యోగులు హాజరు అవడం జరిగింది







## తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరిగిపోతోందా? అయితే జాగ్రత్త ఈజీ..రుచేసుకోవచ్చు



తీపి పదార్థాలను తినాలన్న కోరిక అందరికీ ఉంటుంది. కాస్త తీపి తిన్నాక ఆ కోరిక తగ్గిపోతుంది. కానీ కొందరికి రోజురోజుకి తీపిగా ఉండే పదార్థాలను తినాలన్న కోరిక ఎక్కువైపోతూ ఉంటుంది. అలా తీపి ఆహారాల కోరిక పెరుగుతుందంటే అంటే భవిష్యత్తులో కొన్ని రకాల మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెప్పే ఒక హెచ్చరికగా భావించాలి. అల్జీమర్స్ వ్యాధి... జ్ఞాపకశక్తి, ఆలోచన , సామాజిక సామర్థ్యాలను ప్రభావితం చేస్తుంది. తీపి ఆహారం తినాలన్న కోరిక అధికంగా ఉన్నవారికి సమీప భవిష్యత్తులో ఈ అల్జీమర్స్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు అధ్యయనకర్తలు. దీన్నే డిమెన్షియా అని కూడా అంటారు. డిమెన్షియా అంటే చిత్త వైకల్యం అని కూడా చెప్పుకోవచ్చు. ఇది మెదడులోని వ్యక్తిత్వం, ప్రవర్తన, మాట తీరు గురించి పని చేసే భాగాలపై ప్రభావం చూపిస్తుంది. ఇది మెదడులో ఫ్రంట్ టెంపోరల్ లోబ్స్‌లో ఉన్న న్యూరాన్లకు నష్టం కలిగేలా చేస్తుంది. నిజానికి ఈ సమస్య 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తులకు వస్తుంది. ఇలాంటివారు తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరుగుతుంటే, తినకుండా తమను తాము నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

ఏమిటీ లింక్?
అమెరికా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం ఆహారంపై ఉన్న ఆసక్తికి, డిమెన్షియా వచ్చే అవకాశానికి మధ్య బంధం ఉంది. ప్రవర్తనలో మార్పులు, తీపి పదార్థాలను అధికంగా కోరుకోవడం వంటి వన్నీ కూడా డిమెన్షియా రాకకు సంకేతాలుగా చెబుతున్నారు. అతిగా తినడం, అతిగా మద్యం సేవించడం, తినేటప్పుడు మర్యాదలు పాటించకపోవడం వంటివి కూడా భవిష్యత్తులో డిమెన్షియా వచ్చే రాకను సూచిస్తున్నట్టే. ఇవే కాదు ఇంకా అనేక లక్షణాలు ఉన్నాయి. తదేకంగా చూడడం, వ్యక్తులతో అధికంగా మాట్లాడడం, చేసే పనిపై దృష్టి పెట్టలేకపోవడం, చేసిన పనే పదేపదే చేయడం వంటివి కూడా భవిష్యత్తులో ఈ వ్యాధి రాకకు సూచనలే.

చికిత్సజి
ఈ వ్యాధికి చికిత్స లేదు. అయితే లక్షణాలను మాత్రం మందుల ద్వారా తగ్గించవచ్చు. వైద్యులు ఈ వ్యాధి బారిన పడిన వారికి యాంటీ డిప్రెసెంట్స్ ఇస్తుంటారు. ఇది అతిగా తినడం, విచిత్ర ప్రవర్తనలను తగ్గించడానికి సహాయపడతాయి. అలాగే ఫిజియోథెరపీని కూడా సూచిస్తారు. స్పీచ్ థెరపీ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తారు. ఏది ఏమైనా అతి స్వీట్లు తినడం మాత్రం ఆరోగ్యానికి అనర్థదాయకం

